జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 9 జూన్ 2025 పేజీలు : 6



## జీరో అనుమతులతో జోరుగా మట్టి నిలువలు



మండలం కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతుంది. రోజుకు కొత్తబట్టీతో గ్రామా లు కాలుష్యంతో కొట్టుమిట్టడుతున్నాయి. మండలం చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 20 ఇటుక బట్టీలను నిర్వహిస్తుండడంతో పొగతో కూడిన కాలుష్యం గ్రామాలను కబలిస్తుంది.

వివరాలు 3లో

# మనస్తాపం చెందిన రాజగోపాల్ రెడ్డి!?



- మంత్రి పదవి వద్దు... మునుగోడు అభివృద్ధి ముద్దు
- మునుగోడు అభివృద్ధికి ఐదువేల కోట్లు ఇవ్వాలి..?
- రాజగోపాల్ రెడ్డి ని బుజ్జగిస్తున్న కాంగ్రెస్ నేతలు
- రెండు దఫాలుగా ఎదురుచూసిన రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లిన మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్

రాష్ట్ర మంత్రివర్గంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చోటు దక్కకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గుర్రైనట్లుగా తెలుస్తోంది. అధిష్టానం ఎన్నో సార్లు హామీ ఇచ్చి నెరవేర్చకపోవడంతో రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంపై కినుక వహించినట్లుగా తెలుస్తుంది.

వివరాలు 6లో

## జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు కృషి



- విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
- ముగిసిన వేసవి డాన్స్ శిక్షణ శిబిరం
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు
- తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల

వివరాలు 2లో

## ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి

6

మునుగోడు మండల కేంద్రంలో సత్యం ఫంక్షన్ హాల్ లో 11 ఏళ్ల పరిపాలన గురించి మునుగోడు పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య గారి ఆధ్వర్యంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది.



## కాంగ్రెస్ తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం



మిర్యాలగూడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన గంగాభవాని కూతురు, కాల్వపల్లి తండా గ్రామానికి చెందిన ధీరవత్ హరికోటి , పార్వతి కూతుర్ల కు మంజూరు చేయించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పంపిణీ చేశారు.

# జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు కృషి








- విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
- ముగిసిన వేసవి డాన్స్ శిక్షణ శిబిరం
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు
- తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల

**కోదాడ టౌన్,జూన్ 8(ప్రజా జ్యోతి):** కోదాడలో జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో రిషి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వహించిన సమ్మర్ డాన్స్ కోచింగ్ లో శిక్షణ పొందిన 30 మంది విద్యార్థులకు డాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు తో కలిసి ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న భరతనాట్యం, పేరిణి నృత్యలను కోదాడ రిషి డాన్స్ లో శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొని కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని అందుకు ఎంతగానో కృషి చేస్తున్న డాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు ను ప్రత్యేకంగా చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రిషి డాన్స్ అకాడమీ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు, లేడీ డాన్స్ కోచర్ లు ప్రవళిక, వర్షిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో దళిత బహుజనులు భాగస్వాములు కావడం హర్షణీయం



**మల్లేపల్లి, జూన్ 9,(ప్రజాజ్యోతి):** మంత్రి వర్గ విస్తరణ లో ముగ్గిరికి చోటుకల్పించిన కాంగ్రెస్ అధిష్టానం. దళితుల నుండి వివేక్ వెంకటస్వామీ అడ్లురి లక్ష్మణ్ బహుజన వర్గం నుండి వాకిటి శ్రీహరి ఇవ్వడం హర్షనియమని కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. మంత్రి వర్గంలో మరో మూడు బెర్తులు ఖాళీగా ఉండడం తో మంత్రివర్గంలో ఎస్టీ లంబాడ వర్గానికి చెందిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ గారికి కూడా చోటు కల్పించాలని ఎస్టీ జనాభాలో లంబడాలు ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని కాంగ్రెస్ గెలుపులో వారి పాత్ర ఎక్కువగా ఉందని కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలు నాయక్ గారికి అవకాశం కల్పించాలని వారు కోరారు.

# ఆర్థిక సాయం అందజేత



**నాంపల్లి, జూన్, 08(ప్రజాజ్యోతి):** మండలంలోని నేరళ్లపల్లికి చెందిన శివర్ల సత్తయ్య కుమారుడు శివర్ల నాగరాజు ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రమశాఖ బచ్చునబోయిన రమేష్, గునేబోయిన యాదయ్య, మల్లయ్య , మాద రమేష్, బచ్చునబోయిన కొండల్ ,వంగూరి సైదులు, ఎడ్ల వెంకన్న , శ్రీరాములు, లింగస్వామి, మేకల రాజు , కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య, చందుపాషా, సైదుసేన్, హస్సేన్, బారి యాదయ్య , టేకులపల్లి వెంకన్న, ఎడ్ల చంద్రయ్య, ఎడ్ల అంజి, శ్రీశైలం, ఆక నర్సింహ, ఆక లింగయ్య నరసమ్మ,ఎడ్ల పెద్దులు, మదగోని మారయ్య, ఉడుత యాదయ్య,పల్లె అంజనేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మూగజీవాలను ఢీకొట్టిన టిప్పర్

మూడు గేదెలు రెండు దూడలు మృతి



**మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజాజ్యోతి ):** తప్పిపోయిన పాడి గేదెలను వెతికి తీసుకువస్తుండగా... డ్రైవర్ నిర్లక్ష్యం టిప్పర్ అతివేగానికి మూగజీవాలు బలైన సంఘటన శనివారం అర్ధరాత్రి మిర్యాలగూడ మండలం అవంతిపురం వద్ద జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి అవంతిపురం గ్రామానికి చెందిన సిరికొండ వెంకటమ్మకు చెందిన మూడు గేదెలు రెండు దూడలు మేత కోసం వెళ్లి శనివారం తప్పిపోయాయి. తప్పిపోయిన గేదెలను వెతుకుతూ అనేక చోట్ల గాలింపు జరపగా చివరకు గ్రామ శివారులో దొరికాయి. వాటిని ఇంటికి తోలుకొని వస్తుండగా ఆలగడప నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న టిప్పర్ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి మూగజీవాలను బలంగా ఢీకొట్టడంతో మూడు గేదెలు ఒక దూడ అక్కడికక్కడే చనిపోగా, మరో దూడ తీవ్రంగా గాయపడింది. జీవనాధారంగా ఉన్న పాడి గేదలు కళ్ళముందే చనిపోవడంతో, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటమ్మ ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు

## మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు

నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్




**దేవరకొండ, జూన్ 08(ప్రజా జ్యోతి )** పార్టీ సీనియర్ నేత, బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు సుంకె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## రాజన్నగూడెంలో.. ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ



**నిడమనూరు, జూన్ 08(ప్రజాజ్యోతి):** మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట, దేవతల విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటా బంధుమిత్రువులతో కళా కళా.. ఊరంతా సందడి వాతావరణంలో కనులపండువగా బొడ్రాయి(నాబిశిల) ప్రతిష్ట, ముత్యాలమ్మ, కోటమైసమ్మ, మైసమ్మ ,ఈదమ్మ దేవత విగ్రహాలు ప్రతిష్టించారు. ప్రతిష్ట సందర్భంగా యజ్ఞాలు, హెూమాలతో పూజాధికాలు నిర్వహించారు.సుమారు 5 వేల మందికి పైగా అన్నదానం నిర్వహించారు. మూడు రోజులుగా రాజన్నగూడెం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో రూ.40 లక్షల వ్యయంతో పూజాధికాలు,హెూమాలు, వ్రతాలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. దేవతల రూపంలో కళాకారుల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. దేవత విగ్రహాల ఊరేగింపు, ఆలయాల నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట నిర్వహించారు. రామాలయంలో విమానకలశం, సుదర్శనచక్ర ప్రతిష్ఠ, నవగ్రహ మండపం, దేవి విగ్రహాలను ప్రతిష్టించారు. మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య, మండలి చినలింగయ్య, మజ్జిగపు లక్ష్మీ వెంకట్, మజ్జిగపు దయాకర్ రెడ్డి,నాగిరెడ్డి, రామకృష్ణ, మండలి పుల్లయ్య వినోద్, మండలి నాగేందర్, సత్యనారాయణ, ఉమ్మడి వెంకట్ రెడ్డి, మజ్జిగ నాగిరెడ్డి, బొడ్డు రవి, శ్రీనివాస్, ప్రభాకర్, రాముడు,పురోహితులు కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి, మారవజుల శ్రీనివాస్ శర్మ, మోహన్ శర్మ, పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరి వరకు జీవించిన బచ్చలకూరి జార్జి

- నిరక్షరాస్యత అంటరానితనం రూపుమాపేందుకు జార్జి విశేష కృషి
- బచ్చలకూరి జార్జి లేని లోటు తీర్చలేనిది
- విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

**కోదాడ టౌన్, జూన్ 8 (ప్రజా జ్యోతి):** నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అందరికీ ఆదర్శప్రాయంగా బచ్చలకూరి జార్జి చివరి వరకు జీవించారని విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, రచయిత,




తెలంగాణ ఉద్యమకారుడు, హేతువాది బచ్చలకూరి జార్జి సంతాప సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద దళిత కుటుంబంలో జన్మించి స్వయం శక్తితో ఎదిగి ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలు చేరెందుకు కృషి చేశారని దళితుల్లో నిరక్షరాస్యత, అంటరానితనాన్ని రూపుమాపేందుకు తన భార్యతో కలిసి చదువు వెలుగు ఉద్యమంలో పని చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అణచివేత, కుల వివక్ష, అవినీతి, అక్రమాలు మూఢవి శ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని ఆయన సేవలను స్మరించారు. జార్జి మృతి సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, పొట్ట జగన్మోహన్ రావు, విద్యాసాగర్, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారుఢీకొని మహిళ మృతి



**మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజాజ్యోతి ):** రోడ్డు దాటుతున్న మహిళను కారు బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కిష్టాపురం శివారులో శనివారం రాత్రి జరిగింది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ కు చెందిన మృతురాలు పొట్లూరి అలివేలు (35 ), తన తల్లి బొజ్జ యశోదతో కలిసి శనివారం సొంత గుంటూరుకు వెళ్ళింది. పనులు ముగించుకొని తిరిగి సాయంత్రం గుంటూరు నుండి మిర్యాలగూడ వచ్చేందుకు లారీ ఎక్కి వస్తుండగా, మిర్యాలగూడ సమీపంలోని కిస్టాపురం వద్దకు రాత్రి 10 గంటల సమయంలో లారీ చేరుకుంది.కాగా డ్రైవర్ లారీని రోడ్డు పక్కగా నిలిపి బహిర్భూమికి వెళ్ళగా, అదే సమయంలో మృతిరాల అలివేలు తల్లి యశోదలు మూత్ర విసర్జన కోసం రోడ్డు దాటి వెళ్లి తిరిగి లారీ వద్దకు వచ్చేందుకు రోడ్డు దాటుతుండగా, గుంటూరు నుండి మిర్యాలగూడ వైపు వెళుతున్న కారు వేగంగా వస్తూ అలివేలు ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు తల్లి యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## జీరో అనుమతులతో జోరుగా మట్టి నిలువలు

### బట్టీల నిర్వహణ కోసం సర్వం సిద్ధం

**చింతపల్లి జూన్ 04 (ప్రజాజ్యోతి) చింతపల్లి మండలం కాలుష్య కోరల్లో** కొట్టుమిట్టాడుతుంది. రోజుకు కొత్తబట్టితో గ్రామాలు కాలుష్యంతో కొట్టుమిట్టడుతున్నాయి. మండలం చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 20 ఇటుక బట్టీలను నిర్వహిస్తుండడంతో పొగతో కూడిన కాలుష్యం గ్రామాలను కబలిస్తుంది. ఇప్పటికే నసర్లపల్లి గ్రామంలో ఉన్న దాదాపు ఎనిమిది ఇటుక బట్టీలను తొలగించాలని ఆ గ్రామ ప్రజలు జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేయడంతో పాటు ఇటుక బట్టీల నుండి వచ్చే సమస్యలను తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని బాలాజీ కాటన్ మిల్లు సమీపంలో నల్లమట్టి నిలువ గుట్టలను తలపిస్తుంది. గతంలో ఇక్కడే కొన్ని వందల తిప్పర్ల మట్టిని నిలువచేసి ఎలాంటి అనుమతులు లేక పోవడంతో బట్టి నిర్వహణ కొనసాగలేదు. మళ్లి ఇప్పుడు అదే తతాంగం కొనసాగుతుంది .ఇలా పూటకో కొత్త ఇటుక బట్టీలు వెలుస్తుండటంతో గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. .ఇటుక బట్టీలు నిర్వహించాలంటే రెవెన్యూ శాఖ తో పాటు,, పొల్యూషన్,, గ్రామపంచాయతీ అనుమతి, ,దీంతో పాటు మరి కొన్ని



అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు నిర్వహిస్తూ బట్టీల వద్ద తిప్పర్లతో వేల కొద్దీ నల్ల మట్టిని నిల్వ చేస్తున్నారు. దీంతో అ ప్రాంతం మొత్తం గుట్టలను తలపించేలా ఉన్నాయి.అయితే మట్టి తరలించడానికి మైనింగ్ అధికారులతో అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.ఎలాంటి అనుమతులు లేకుండా నల్ల మట్టిని నిల్వ చేస్తున్నారు.దీంతో మట్టికి సంబంధిత అధికారులపై మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని నిల్వ చేసిన వారిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మైనింగ్ ఏ.డి శ్యామ్యూల్ జాకబ్ వివరణ: అనుమతులు లేకుండా ఎక్కడైనా ఇటుక బట్టీల కోసం మట్టిని నిల్వ చేస్తే ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏ.డి శామ్యూల్ జాకబ్ హెచ్చరించారు.


## ఘనంగా పోకల దేవదాస్ పుట్టిన రోజు వేడుకలు

**చిట్యాల జూన్ 08(ప్రజా జ్యోతి)బీ** జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పుట్టిన రోజు సందర్భంగా శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి చైర్మన్ కాటం వెంకన్న,నాయకులు జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, బొబ్బలి



రాంరెడ్డి, దేశపాక రాజేష్, ఫరీద్, కొల్లోజు వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, చోళ్ళేటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



**మల్లేపల్లి,జూన్ 9, (ప్రజా జ్యోతి):** దేశ్ ముఖ్ కుంటా వాస్తవ్యులు యేకుల రాజారావు, విన్యాసమ్మ దంపతుల కుమారుడు ప్రజ్ఞ సాధన్ రవళి వివాహ మహోత్సవంలో పీసీసీ సభ్యులు, పిఎసిఎస్ ఛైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి రాంరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్ర కృష్ణ, యూత్ కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, యేకుల సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మొయిన్ పాషా తదితరులు హాజరయ్యారు.


## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక




**కోదాడ టౌన్, జూన్ 8 (ప్రజా జ్యోతి):** కోదాడ ఈఆర్ఎస్ ఇండోర్ స్టేడియంలో ఆది వారం రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సూర్యాపేట జిల్లా సీనియర్ మహిళల ,పురుషుల జట్లను ఎంపిక చేసినట్లు బాల్ బ్యాడ్మింటన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తోట రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 25 మంది క్రీడాకారులు రాష్ట్ర పోటీలకు వివిధ విభాగాల నుండి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచింగ్ లు ఖాజా, పజిల్ నిసార్ ఖాజజలీల్, క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

**నాగారం జూన్ 8 ప్రజా జ్యోతి.** నాగారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్



ను సూర్యాపేట జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు పోలీసులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాల పాల్పడే వారిని ఉపేక్షించవద్దని సూచించారు. ఆయన వెంట సిఐ రఘువీర్ రెడ్డి ఎస్సై ఐలయ్య హెడ్ కానిస్టేబుల్ వలికి వెంకన్న కానిస్టేబుల్స్ లావణ్య సైదులు తదితరులు ఉన్నారు.

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ...**

**నడిగూడెం, జూన్ 8 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం: జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుం దన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన




బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుభారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి గారు, తదితరులు హాజరవుతున్నారని చెప్పారు.

## ఇంటెల్లిటోట్స్ ఫ్రీ స్కూల్ ప్రారంభం



**చిన్నారుల భవిష్యత్తుకు మంచి పాఠశాలను ఎంచుకోవాలి**

**మెదక్ అదనపు కలెక్టర్ మెంచు నగేష్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 08(ప్రజాజ్యోతి):** చిన్నారుల ఉజ్వలమైన భవిష్యత్తుకు మంచి పునాది చిన్ననాడే పడాలని అప్పుడే వారు జీవితంలో అనుకున్నది సాధించగలుగుతారని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన ఫస్ట్ క్రై కామ్ ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను ఓ ఉద్యోగిగా మాట్లాడితే 0-5 చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు పంపించమని చెబుతానన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకునేలా తమ చిన్నారులను రూపుదిద్దేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతున్నారని అన్నారు. అలాంటి సందర్భాల్లోనే అనేక ప్రీ ప్రైమరీ, ప్లే పాఠశాలలు వస్తున్నాయని అందులో భాగంగానే సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ను స్కూల్ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందనే నమ్మకం తనకుందన్నారు. చిన్నారులకు చిన్నతనంలోనే సమాజం పట్ల గౌరవం, బాధ్యతను తెలిపితే భవిష్యత్తులో వారు క్రమశిక్షణ గల పౌరులుగా రూపుదిద్దబడి అనుకున్నది సాధిస్తారన్నారు. ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ను సూర్యాపేట పట్టన, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెంచు రమేష్, మడ్డి చంద్రయ్య, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కనకమల్లు, అకాడమిక్ స్కూల్ మేనేజర్ కళ్యాణి, పాఠశాల డైరెక్టర్ బాలక్రిష్ణ, కరస్పాండెంట్ నామాల గురుమూర్తి, ఎఎస్ఐ భిక్షం, మాదగాని వెంకన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గరిడేపల్లి, జూన్ 08(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 18 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకే చోట చేరి జ్ఞాపకాలను పంచుకొని, నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకొని ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తమందరం కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన గురువులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులంతా వివిధ రంగాల్లో ఉన్నత స్థితిలో ఉండడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు మధుసూదన్, బుచ్చిరెడ్డి, శ్రీను, మంగళ, అనిత, భిక్షపతి, వెంకట్ రెడ్డి, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాలేదని మనస్థాపంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

**మాజీ సర్పంచ్: కోడి గిరిబాబు**



**చండూరు జూన్ 8 (ప్రజా జ్యోతి):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాలేదని మనస్థాపంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం చండూరులో వారు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి గతంలో బిజెపి పార్టీలో చేరినప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే రాజగోపాల్ రెడ్డి లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి ఎంతైనా అవసరం ఉందని, మంత్రి పదవిని ఇస్తామని నచ్చజెప్పి పార్టీలో చేర్చుకున్నారని వారు తెలిపారు. అలాగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవడన్న సమాచారం ఉన్నందున రాజగోపాల్ రెడ్డి కి మీరు భువనగిరి అభ్యర్థిని గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెప్పిందని వారు గుర్తు చేశారు. ఇప్పుడు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రానందున వెనుకబడిన మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందదు అని మనస్థాపానికి గురిచేసిందని అందుకుగాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గిరిబాబు తెలిపారు.

## యమపాశాలుగా మారిన విద్యుత్ తీగలు

**ఆరుగేదెలు మృతి.. బోరుమంటున్న యజమానులు**



**మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజాజ్యోతి ):** నిర్లక్ష్యం ఎవరిదైనా... విద్యుత్ తీగలు యమపాశాలుగా మారి ఆరు మూగజీవాలను బలి తీసుకున్నాయి. ఈ సంఘటన మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామ శివారులో ఆదివారం జరిగింది. బాధితులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులోని పోరెడ్డి వెంకటరెడ్డి పొలంలో మోటర్లకు అనుసంధానంగా వెళుతున్న ఎల్ టి లైన్ తెగి కిందపడిపోయింది. ఆదివారం గ్రామానికి చెందిన కడియం కిరాస్, పరంగి తిరుపతయ్య, నాలి లక్ష్మయ్య లకు చెందిన గేదెలు మేత కోసం వెళ్లి విద్యుత్ తీగకు తగలడంతో విద్యుత్ ఘాతంతో మూగజీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి. గమనించిన యజమానులు గ్రామస్తులు అక్కడికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో సరఫరాను నిలిపివేశారు. ఒక్కొక్క గేదె సుమారు 70 వేల రూపాయల విలువ చేస్తుందని బాధితులు తెలిపారు. మొత్తంగా సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన పాడి గేదెలు మృతి చెందినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని, తమకు నష్టపరిహారం చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం

– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పులసైదులు

**మిర్యాలగూడ, జూన్ 08, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన గంగాభవాని కూతురు, కాల్వపల్లి తండా గ్రామానికి చెందిన ధీరవత్ హరికోటి , పార్వతి కూతుర్ల కు మంజూరు చేయించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైదులు



మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుం దన్నారు. మొదటి నుంచి బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ ఆదివారం మంత్రి వర్గ విస్తరణలో ఎస్సీలకు రెండు, బీసీకి ఒకటి కేటాయించి మరొకసారి సామాజిక న్యాయం పాటించడంలో చరిత్ర సృష్టించినదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో కాల్వపల్లి మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ నాయకులు జంగిలి లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ తండా గ్రామ శాఖ అధ్యక్షులు శిరిశాల సాలయ్య, ధీరావత్ లింగా నాయక్, ఇస్లావత్ కృష్ణ , నూకపంగా మోహన్ కుమార్, మేడబోయిన సతీష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనకుల సహాయం

బోరు మోటార్ బహుకరణ...



**నడిగూడెం, జూన్ 8, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో వేసవిలో గత కొన్ని రోజులుగా తీవ్రమైన నీటి ఎద్దడిఏర్పడినది. మాజీ సైనికులు సూర్యాపేట ఐ వి ఓ ప్రెసిడెంట్ మధుసూధన్ రావు కు తెలియజేయగానే గ్రామంలోని చర్చి ఆవరణలోని ఉన్నటువంటి బోరుబావిలో మోటారును అమర్చారు. ఐవి వో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మధుసూధన్ రావు ఈ కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలన చేసి తన సొంత ఖర్చుతో బోరుబావి మరియు మోటారును ఏర్పాటు చేశారు. గ్రామ లో నీటి సమస్య లేకుండా సహాయం చేసిన అధికారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో ఐ వి ఓ. సభ్యులు మరియు ఆ గ్రామ వాసి మాజీ సైనికు లు నెమ్మాది రామారావు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కార్యకర్తలకు నిరాశ కలిగించింది

డిసిసి ఉపాధ్యక్షుడు బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 08, (ప్రజాజ్యోతి) :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడం వల్ల మునుగోడు కాంగ్రెస్ కార్యకర్తలను నిరాశకు గురి చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ అన్నారు. ఆదివారం అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను రాశారు. వెనుకబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సి ఉందన్నారు. మునుగోడు ప్రజల చిరకాల వాంఛ అయిన మంత్రి పదవిని అధిష్టానం ఇవ్వకపోవడం వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ప్రాంత ప్రజలు రైతులు అవమానకరంగా భావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి మునుగోడు ప్రాంతం వెనుకబడిన సంగతి పూర్తిగా తెలిసిందేనన్నారు. ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులలో రాజగోపాల్ రెడ్డికి ఒక పదవిని ఇవ్వాలని బాలకృష్ణ కోరారు.

## శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలి



– డాక్టర్ ముప్వా రామారావు

**మిర్యాలగూడ, జూన్ 08, ( ప్రజాజ్యోతి ):** దేశం సాంకేతికంగా అభివృద్ధి చెంది ప్రపంచ దేశాలతో పోటీపడాలి అంటే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా పాఠ్యాంశాల్లో మార్పులు తేవాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముప్వా రామారావు అన్నారు. ఆదివారం స్థానిక మిర్యాలగూడలోని జ్యోతి హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ అధ్యక్షతన జరిగిన విద్యా విధానం– శాస్త్రీయ దృక్పథం సెమినార్ లో హాజరై రామారావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలోవిద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పైన అవగాహన కల్పించుటకు ార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. జన విజ్ఞాన వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగాపాఠ్యాంశాల్లో మార్పు తేవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ హెచ్ ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి కొండల్ రెడ్డి సత్యనారాయణ రావు యుటిఎఫ్ నాయకులు బక్కా శ్రీనివాసాచారి బీసం రామయ్య, జ్వాల, బిక్షమయ్య గణేష్, శర్మ, కిరణ్మయి మధుసూదన్, నాయుడు, పి. శ్రీనివాస్, ప్రశాంత, సందీప్, శ్రీధర్, జానకిరాములు, దశరథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో భారీ వర్షం.. రైతన్నల ఆనందం



**నాంపల్లి,జూన్,08(ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా ఆదివారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మృగశిర కార్తె ప్రారంభం నాడు వర్షం కురవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. దీంతో రైతన్నలు సాగుకు సిద్ధం అవుతున్నారు. ఈ సంవత్సరం ముందుగానే పంట సాగు మొదలు అవుతుంది. పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్డు పై పడ్డాయి. మట్టి గోడలు కూలిపోయాయి. రోడ్డుకు లోతట్టులో ఉన్న ఇళ్లలోకి వర్షపు నీరు చేరాయి.

## వరద ముప్పు తప్పేనా!

**కై లాసనగర్:** వర్షాకాల సీజన్ ప్రారంభమైంది. పట్టణంలోని పలు డ్రెయినేజీలు పొంగి ప్రవహించే అవకాశముంది. అయితే అందులో ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడిన చెత్తాచెదారం కుప్పలు, తెప్పలుగా పేరుకుపోయింది. దీంతో చిన్నపాటి వర్షానికే డ్రెయినేజీల్లోని మురుగునీరంతా రోడ్లపైకి చేరి కాలనీల్లోని ఇళ్లలోకి చేరే ప్రమాదం లేకపోలేదు. సీజన్కు ముందే వేసవిలో పూడికతీత పనులు చేపట్టాల్సిన బల్దియా అధికారులు ఇప్పటి వరకు ఆ దిశగా దృష్టి సారించలేదు. వర్షాలు ప్రారంభమైతే పారిశుధ్య పనులు ముందుకు సాగే అవకాశముండదు. బల్దియా అధికారుల నిర్లక్ష్యంతో తమకు ముంపు భయం పొంచి ఉందని పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేడ్%-%1 స్థాయికి ఎదిగిన ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పట్టణవాసుల అవసరాలకు అనుగుణంగా డ్రెయినేజీలు నిర్మిస్తున్నారు. విద్యానగర్, రాంనగర్, సుభాష్నగర్, రిక్షాకాలనీ, రిమ్స్ ఆసుపత్రి, పంజాబ్చౌక్, శాంతినగర్, మహలక్ష్మివాడ, హౌసింగ్బోర్డు, ఖానాపూర్ వంటి పలు కాలనీల్లో సుమారు 20కి పైగా భారీ డ్రెయినేజీలు ఉన్నాయి.

## నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, జూన్ 08(ప్రజా జ్యోతి ) పార్టీ సీనియర్ నేత, బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు.

# ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి





**11ఏళ్లు సురక్షితపరిపాలన ముఖ్యఅతిథిగా బచ్చన్ నరేందర్ యాదవ్**

**మునుగోడు: జూన్, 08, (ప్రజా జ్యోతి )న్యూస్.** మునుగోడు మండల కేంద్రంలో సత్యం ఫంక్షన్ హాల్ లో 11 ఏళ్ల పరిపాలన గురించి మునుగోడు పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య గారి ఆధ్వర్యంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. మరియు పర్యావరణ పరిరక్షణ పురసించుకొని అమ్మ పేరు మీద మొక్కలు నాటడం నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా నాయకులు ఈ కార్యక్రమం ఇంచార్జ్ బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ గారు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ గారు పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ప్రజల గోడు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ చేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని అంతేకాకుండా వికాసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని అయోధ్య రామ మందిరం నిర్మాణం 370 ఆర్టికల్ రద్దు సర్జికల్ స్ట్రైక్ ఆపరేషన్ సింధూర్ తోపాటు 2014 ముందు మన దేశంలో 36% ఉన్న పేదరికం గత 11 సంవత్సరాల మోదీ సుపరిపాలనలో 9 శాతం తగ్గిందని అదేవిధంగా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచం మొత్తంలో మన దేశం వాటా 40 శాతం పెరిగిందని ఇలా ఎన్నో చరిత్రత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంతం చేసుకున్న సందర్భంగా యావత్ భారతదేశం గౌరవ తెలుపుతుందని అన్నారు ప్రతి కార్యకర్త రేపు జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంపిటిసిలు సర్పంచులు వార్డు మెంబర్లు గెలుపు కోసం కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్. రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి. బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్.తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం. ప్రచార కార్యదర్శి బండారి యాదయ్య. మండల ప్రధాన కార్యదర్శిలు అక్కెనపల్లి సతీష్. పందుల యాదయ్య పార్టీ సీనియర్ నాయకులు. మండల పదాధికారులు. భూత్ అధ్యక్షులు బూత్ ప్రధాన కార్యదర్శులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపం చెందిన రాజగోపాల్ రెడ్డి!?

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 08, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర మంత్రివర్గంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చోటు దక్కకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లుగా తెలుస్తోంది. అధిష్టానం ఎన్నో సార్లు హామీ ఇచ్చి నెరవేర్చకపోవడంతో రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం పై కినుక వహించినట్లుగా తెలుస్తుంది. మొదటిసారి మంత్రివర్గంలో చోటు దక్కకున్న ఆదివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో అవకాశం లభిస్తుందని రాజగోపాల్ రెడ్డి ఎదురు చూశారు. కానీ ఏం లేదు ఏం లేదు కాంగ్రెస్ అధిష్టానం రాజగోపాల్ రెడ్డికి అవకాశం కల్పించలేదు. దీనితో మనస్థాపానికి గురైన రాజగోపాల్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. కాంగ్రెస్ ఐ కమాండ్ ఆరు ఖాళీలలో కేవలం మూడింటిని భర్తీ చేసి మరో మూడింటిని ఖాళీగా ఉంచారు. ఈ మూడింటిలో మరికొందరు ఆశావాహులను భర్తీ చేసే అవకాశమున్నట్లుగా తెలుస్తుంది.

**రాజగోపాల్ రెడ్డి ఇంటికి మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్**

తీవ్ర మనస్థాపానికి గురై ఇంటిలోనే ఉండిపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బుజ్జగించడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇతర నాయకులు వెళ్లినట్లుగా తెలుస్తుంది. రాజగోపాల్ రెడ్డితో చర్చలు జరుపుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. రెండుసార్లు మంత్రిగా అవకాశం ఇవ్వకుండా మూడవసారి ఇచ్చిన తనకు మంత్రి పదవి అక్కరలేదని రాజగోపాల్ రెడ్డి మీనాక్షి నటరాజన్ కు తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది. తాను కాంగ్రెస్ గెలుపుకు ఎంతో కృషి చేశానని, అధిష్టానం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని చెప్పినట్లుగా తెలుస్తుంది. తనకు మంత్రి పదవి బదులు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఐదు వేల కోట్ల రూపాయలను కేటాయించాలని మీనాక్షి నటరాజన్ ముందు డిమాండ్ పెట్టినట్లుగా తెలుస్తుంది. ఇదిలా ఉండగా మునుగోడు నియోజకవర్గం లో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజగోపాల్ రెడ్డి అభిమానులు మంత్రి పదవి రాలేదని విషయం తెలుసుకొని నిరాశకు గురవుతున్నారు.

## పేకాట స్థావరంపై దాడి ఆరుగురిపై కేసు నమోదు

**చింతలపాలెం జూన్ 8 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామ శివారులో పేకాట శిబిరం పై పోలీసులు దాడి చేసి పేకాట రాయుళ్ల ను అరెస్టు చేశారు. చింతలపాలెం ఎస్సై ఎన్ సందీప్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల లోని గుడిమల్కాపురం గ్రామ పరిధిలోని పల్లె వెంకటేశ్వర్లు వ్యవసాయ భూమిలో పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు చింతలపాలెం ఎస్సై నేతృత్వంలో పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న రూ.2000 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్ సందీప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## పోచంపల్లిలో చేపల సందడి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి)** మృగశిర కార్తె పురస్కరించుకొని భూదాన్ పోచంపల్లి పట్టణంలో చేపల సందడి జోరుగా కనిపించింది. ఈ సందర్భంగా ప్రజలు చేపలు తినడం కోసం మక్కువ చూపారు. అనాటి కాలం నుండి మృగశిర కార్తె నాడు చేపలు తినడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఆదివారం రోజున చేపలు రకం రౌట 240 బొచ్చె 260 కొర్రమట్ట 600 కిలోకు వ్యాపారులు విక్రయించారు.

## సీపీఐ మండల మహాసభలను విజయవంతం చేయాలని

**చెన్నూర్ :** ఈనెల 18న చెన్నూర్ పట్టణంలో నిర్వహిస్తున్న సీపీఐ పార్టీ చెన్నూర్ మండల మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రేగుంట చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు చెన్నూరులో ఆదివారం మండల మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ వంద సంవత్సరాల వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మహాసభను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. శతాబ్దకాలంలో సీపీఐ ప్రజా సమస్యలను అలుపెరగని పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్, మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య నాయకులు చందు, శంకర్, తిరుపతి పాల్గొన్నారు.

## గుంతలు పడి.. కంకర తేలి

**భైంసా :** భైంసా మండలంలోని గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. గుంతలు పడి, కంకర తేలి, వంకలుగా ఉండి వాహనదారులు, పాదచారులు నడువ లేని దుస్థితి నెలకున్నది. మండలంలోని పెండ్‌పల్లి, ఇలేగాం, ఖత్‌గాం, సిరాల, మహగాం–చింతల్‌బోరి, సిద్దూర్, వాలేగాం–రంగరివాడ, వాడి గ్రామస్తులు వివిధ పనుల నిమిత్తం భైంసా మండలానికి వస్తుంటారు.